
ఆంధ్రజ్యోతి
యాజమాన్యానికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్
మీడియా సిబ్బందికి
22వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీర్వాదం
జమ్మి ఆకు బంగారం..
పాలపిట్ట సందర్శనం ప్రతి ఇంటా సంతోషం..
ఇదే సరదాల దసరా సంబురం
రాష్ట్ర ప్రజలందరికీ
విజయదశమి
శుభాకాంక్షలు
అభయహస్తం

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నీలం మధు

పటాన్‌చెరు రూరల్, అక్టోబర్ 11 : బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించాలని ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ధన్యవాదాలు తెలిపారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయంపై నీలం మధు హర్షం వ్యక్తం చేస్తూ బీసీ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నీలం మధుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.



రేవంత్ రెడ్డికి మొక్క అందజేస్తున్న నీలం మధు

దర్జీ ఇంట్లో డాక్టర్స్

- ఒకే ఇంట్లో నలుగురు అమ్మాయిల వైద్య విద్యాభ్యాసం
- 2024 నీట్‌లో ఇద్దరు కవలలకు మెడికల్ సీట్లు
- ఇప్పటికే మెడిసిన్ పూర్తిచేసిన పెద్దమ్మాయి.. ఫైనల్ ఇయర్‌లో మరోఅమ్మాయి

9







సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

- ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు
- మల్టీజోన్-2 ఇన్‌స్పెక్టర్ జనరల్ వి.సత్యనారాయణ
- అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజీ



అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐజీ వి.సత్యనారాయణ, జిల్లా ఎస్పీ సీహెచ్.రూపేష్

పటాన్‌చెరు, అక్టోబరు 11 : ఇటీవల ఆర్థికపరమైన సైబర్ నేరాలు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చార్మినార్ జోన్(మల్టీజోన్-2) ఐజీ వి.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్పీ రూపేష్, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సిబ్బంది స్వాగతం పలికారు. పోలీస్‌స్టేషన్ పనితీరు, కేసులను ఐజీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో పెరుగుతున్న నేరాలను అదుపు చేసేందుకు సిబ్బందికి పలు కీలకమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశామన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారు రెండు వందల కాలనీలు ఉన్నాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వలసలు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దీంతో వైవిధ్యమైన నేరాలు నమోదు అవుతున్నాయన్నారు. దానికనుగుణంగా సిబ్బందికి నైపుణ్యం పెంచడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఇటీవల సైబర్ నేరాలు పెరిగాయని, గత మూడేళ్లలో అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 178 సైబర్ నేరాలు నమోదు అయ్యాయన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పెద్దఎత్తున ఇక్కడ స్థిరనివాసం ఉండటమే కారణమన్నారు. రాష్ట్రంలోనే సైబర్ నేరాలలో నగదును రికవరీ చేయడంలో సంగారెడ్డి జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఆర్థికపరమైన మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దీంతో పాటు ప్రభుత్వ భూములపై కబ్జా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో పేద, మధ్య తరగతి వర్గాలను మోసం చేసేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. హైడ్రా చేపట్టే ప్రభుత్వ భూముల పరిరక్షణకు పూర్తిగా సహకరిస్తామన్నారు. హైడ్రా పేరుతో ఎవరైనా బ్లాక్ మెయిల్ చేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మొత్తంగా సంగారెడ్డి జిల్లా పోలీసులు సమర్థవంతంగా శాంతిభద్రలను కాపాడుతున్నారని కితాబిచ్చారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, సీసీటీవీ కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్, అడిషనల్ ఎస్పీ సంజీవరావ్ , పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





సంగారెడ్డి డీఈవో ఆఫీస్‌లో సందడి

నియామక పత్రాలు అందుకున్న టీచర్ల రిపోర్ట్



సంగారెడ్డిలోని డీఈవో ఆఫీస్‌లో రిపోర్టు చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 11 : సంగారెడ్డిలోని డీఈవో కార్యాలయంలో సందడి నెలకొన్నది. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నియామకపత్రాలు అందుకున్న డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులంతా శుక్రవారంలోగా రిపోర్టు చేయాలని ఆదేశించిండంతో ఉరుకులు, పరుగులు పెడుతూ కార్యాలయానికి చేరుకున్నారు. 371 మంది నియామక పత్రాలను అందుకోగా, శుక్రవారం వరకు 370 మంది డీఈవో ఆఫీస్‌లో రిపోర్టు చేశారు. వీరికి త్వరలో వెబ్ ఆప్షన్లు ఇచ్చి ఖాళీల ఆధారంగా పాఠశాలలను కేటాయించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్నపేట, అక్టోబరు 11: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు సీజనల్ వ్యాధులపై, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈనెల ఎన్ని ప్రసవాలు చేయాల్సి ఉందని, ఎన్ని చేశారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతీరోజు ఎంతమంది రోగులు వస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం రక్త పరీక్షల ల్యాబ్, ఇన్ పేషెంట్ పడకలను, వ్యాక్సినేషన్ గది, టాయిలెట్‌లను పరిశీలించారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్



ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు స్థలాల పరిశీలన

● త్వరలో మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా భూమిపూజ

పుల్‌కల్, అక్టోబరు 11: ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కేటాయించనున్న స్థలాన్ని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులోని 417 సర్వే నంబరులో గల స్థలాన్ని ప్రభుత్వం 40 ఏళ్ల క్రితం సింగూరు ప్రాజెక్టు నిర్మాణం దృష్ట్యా నీటి పారుదల శాఖకు కేటాయించింది. అయితే, ప్రస్తుతం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం కావడంతో 417 సర్వే నంబరులోని భూమిని గుర్తించారు. ఈ భూమిని ఎవరికైనా కేటాయించారా? వివాదాలు ఏమైనా ఉన్నాయా అని తహసీల్దార్ కృష్ణను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల వ్యవధిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే స్థలాన్ని చదును చేసి, ముళ్లపొదలు తొలగించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచించారు. భూమి పూజ సందర్భంగా నిర్వహించే సభకు వేదిక తదితర ఏర్పాట్లను పరిశీలించారు. వెంటనే 25 ఎకరాల ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాని, అలాగే నీటి పారుదల శాఖ నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) తీసుకుని, వివాదాలు లేకుండా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ కృష్ణ, ఆర్‌అండ్‌బీ డీఈఈ రవీందర్, ఆర్ఐ దావూద్, సర్వేయర్ సునీత ఉన్నారు.



పుల్‌కల్: ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

● కల్హేర్, అక్టోబరు 11: సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామశివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమయ్యే స్థలాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంజూరైన పాఠశాల నిర్మాణానికి అవసరమమైన 25 ఎకరాల ప్రభుత్వ స్థలం వాసర్‌లో అందుబాటులో ఉండటంతో వాసర్‌లోని సర్వే నంబర్ 12లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఆర్డీవో అశోక చక్రవర్తి, ఆర్‌అండ్‌బీ డీఈఈ నర్సింహులు స్థలాన్ని పరిశీలించారు. ఈ నెల 16న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా భూమి పూజ చేయించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే వెంట సిర్గాపూర్ తహసీల్దార్ ఉమాశంకర్, వాసర్ మాజీ సర్పంచ్ జయవంత్, నాయకులు విటల్‌రెడ్డి, శివాజీ పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు సొంత నిధులతో దుస్తులు పంపిణీ చేస్తున్న కాళ్లకల్ మాజీ ఉప సర్పంచ్

జీపీ కార్మికులకు దుస్తుల పంపిణీ

మనోహరాబాద్, అక్టోబర్ 11: మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ జీపీ కార్మికులకు దసర కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. కాళ్లకల్ గ్రామా మాజీ ఉప సర్పంచ్ కాళీదాస్ 25 మంది సపాయి కార్మికులకు తన సొంత నిధులతో దసరా కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. పదవిలో ఉన్నా, లేకున్నా ప్రతీ పండుగకు తన సొంత నిధులతో గ్రామ సపాయి కార్మికులకు ఏదో ఒకటి తనవంతు సాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

'వెల్‌నెస్'లో ఐసీయూ ప్రారంభం



ఐసీయూను ప్రారంభిస్తున్న టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 11: సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని వెల్‌నెస్ ఆస్పత్రిలో చిన్నపిల్లల ఐసీయూ(లెవల్ 3 అడ్వాన్స్‌డ్ నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) వార్డును టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక వసతులతో చిన్నపిల్లలకు వైద్య చికిత్సలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఎండీ లాలేష్, వెంకటేశ్వర్లు, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐతా సౌత్ ఇండియా అడ్వైజర్‌గా సంతోష్‌రావు



చిన్నశంకరంపేట, అక్టోబరు 11: ఆస్ట్రేలియా, ఇండియా ట్రేడ్ అసోసియేషన్ సౌత్ ఇండియా అడ్వైజర్‌గా మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గవ్వపల్లికి చెందిన ఏకే సంతోష్‌రావు నియమితులయ్యారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ఏకే గంగాధర్‌రావు రెండో కుమారుడైన సంతోష్‌రావు ఆస్ట్రేలియాలో ఉన్నత చదువుల కోసం వెళ్లి, అక్కడి క్వీన్‌లాండ్ రాష్ట్రం బ్రిస్‌బెన్ సిటీలో వ్యాపారం చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. ఐతా చైర్మన్ ఆశీష్ కట్టా.. సంతోష్‌రావును సౌత్ ఇండియా అర్గనైజర్‌గా నియమిస్తూ ఈ మేరకు నియామకపు పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతల మేరకు సౌత్ ఇండియా ఆస్ట్రేలియా వ్యాపార సంబంధాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని సంతోష్‌రావు తెలిపారు. ఆయన నియామకం పట్ల జిల్లా వ్యాపార, వాణిజ్య సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు: మెదక్ ఎస్పీ

చిన్నశంకరంపేట, అక్టోబరు 11: తరచూ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్రామ్‌రెడ్డి, సీఐ వెంకటరాజగౌడ్‌తో కలిసి చిన్నశంకరంపేట పీఎస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ముఠా సభ్యులపై పలు కేసులు నమోదై ఉన్నట్లు వివరించారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన అస్లాం, షేక్ ఇలియాస్, షేక్ సమీర్ అనే ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. గత నెల సెప్టెంబరులో నాలుగు దోపిడీలు జరిగాయనీ కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట, సిద్దిపేట జిల్లా చేర్యాల, మెదక్ జిల్లా హవేళీఘణపూర్, చిన్నశంకరంపేట, చేగుంట మండలాల్లోని పలు ఆలయాల్లో దోపిడీలకు పాల్పడ్డారని వారి వద్ద మూడు సెల్‌ఫోన్లు, కారు, రూ. ఐదు లక్షల 50వేలు విలువ చేసే కిలో వెండి, 50 గ్రాములు బంగారు ఆభరణాలు, రికవరీ చేశామని ఎస్పీ వెల్లడించారు. వారం క్రితం ఎస్ఐ నారాయణగౌడ్ సిబ్బందితో కలిసి మండలంలోని గవ్వలపల్లి ఎక్స్‌రోడ్డు మెదక్-చేగుంట రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో కారులో అనుమానాస్పదంగా కనిపించినవారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద పలు ఆలయాల్లో దోపిడి చేసిన వెండి, బంగారు ఆభరణాలతో పాటు నగదు దొరికాయన్నారు. నెల రోజుల వ్యవధిలోనే దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ నారాయణతో పాటు ఇద్దరు పోలీసులను ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అభినందించి, రివార్డులను ప్రదానం చేశారు. గ్రామాల్లోని ఆలయాల్లో సీసీ కెమెరాలను ఉర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఖేడ్‌లో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



ఖేడ్‌లో దసరా ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, అక్టోబరు 11: ఖేడ్ పట్టణంలో దసరా పండుగను నిర్వహించేందుకు షెట్కార్ కుటుంబీకులు తహసీల్ మైదానంలో శుక్రవారం ఏర్పాట్లను ప్రారంభించారు. మైదానంలో రావణ దహనం, జంబివృక్షం ఏర్పాటు, సంగీత విభావరి తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. టీసీసీ సభ్యుడు కర్నె శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌షెట్కార్, కౌన్సిలర్ వివేకానంద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్, నాయకులు కొండల్‌రెడ్డి, మాజీ కోఆప్షన్‌సభ్యులు అశ్వాక్, సురేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● జిన్నారం: జిన్నారం మండలంలోని పారిశ్రామిక వాడలైన బొల్లారం, కాజీపల్లి, గడ్డపోతారం తదితర ప్రాంతాల్లో పలు పరిశ్రమల్లో దసరా ఉత్సవాల సందర్భంగా పూలతో అలంకరించి పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform that **Smt. AFREEN BEGUM , W/O. MOHAMMED KHAISAR**, AGE 33 YEARS , OCCUPATION : HOUSE WIFE , R/O. H.NO:-1-110, PEEPADPALLY VILLEGE, RAIKODE MANDAL ,SANGAREDDY DIST , TELANGANA STATE., My Client M/s SHRIRAM FINANCE LTD. SangaReddy Branch,Sanga Reddy Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

An Open Residential Plot No. 79, In Survey No.292, Admeasuring Area 127.77 Sq. Yards Vide N.A. Proceeding No. B/45/2019, Dated : 07-03-2019 Situated At Ranjhole Village, Under Zaheerabad Municipal Limits,ZaheerabadTown And Mandal Sangareddy District Office Zaheerabad Registration District Sangareddy Sub Registeration Office At Zaheerabad This Survey No Does Not Covered Any Ward And Block Boundaries Of This Plots :- **North** :-Plot No.84, **South** :-25"-0" Wide Road, **East** :- Plot No.80 , **West**:-Plot No.78.

Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his/her/ their objections claims details if disputes etc., within (5) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained. Open Place of

Sd/-AravindKulkarani Advocate, Sangareddy

PUBLIC NOTICE

The General Public is hereby inform that **Sri. YERKALI SUGUNA W/o. POCHAIAH** , Aged About 48 years R/o:-H NO :3-47,Patel Guda ,Sangareddy Mandal, Ismailkhanpet Village, Sangareddy District . SHRIRAM FINANCE LTD. Sangareddy Branch. Sangareddy Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

Open Plot Bearing No.50 Area 178 Sq. Yards In Survey No.1/2, 3, 1/1,1/2, 3, 1/2 , And 3, As Shown In The Plan Annexed Herewith, Situated At Ismailkhanpet Village Sangareddy Mandal Under G. P Ismailkhanpet Sub-Registration Office At Sangareddy District MDL,SANGAREDDY DIST.And Bounded By **North:-** Neighbours Land , **South:-** Plot No.51, **East** :- Road **West** :- Plot No.49.

of my client if any person. /Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- ARVIND KULKARNI, Advocate,
Off: 4-7-73/B/1,Ashoka Residency,
SANGAREDDY, SANGAREDDY Dist.
PH: 8498832643

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం నంబ్య 02,బిరం క్వా పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మస్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 23-10-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 78/A/2 ,1వ అంతస్తు,హైదరాబాద్ రోడ్,చేవెళ్ల,రంగారెడ్డి,తెలంగాణ-501503

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CHVLAPJ2404150002	SATHOLLA SHANKARAIAH	CHVLAPJ2404220006	MADIGA ABHISHEK
CHVLAPJ2401200001	JAYAMMA TANNIRU	CHVLAPJ2404250002	SATHOLLA CHENNA KESHAVULU
CHVLAPJ2404220005	BEGARI NAVEEN KUMAR		

వేలం తేది: 23-10-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 1-3-29,1వ అంతస్తు, రామాలయం అలయం సమీపంలో,ప్రధాన రహదారి,మెదక్,తెలంగాణ-502110

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MEDA1PJ2401080008	SAILU CHINTHKINDI	MEDA1PJ2403130001	NARSIMLU THUDUM
MEDA1PJ2401100003	SAI BABA LINGAMPALLY	MEDA1PJ2312140001	SAWMY GADDAM
MEDA1PJ2403110020	SHANKARAIAH BANDARU		

వేలం తేది: 23-10-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 2-9&2-10, 1వ అంతస్తు,ప్రధాన రహదారి,బస్టాండ్ ఎదురుగా,నర్సాపూర్,మెదక్ జిల్లా,తెలంగాణ-502313

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NRSMKPJ2404030008	JAKKAREGARI PREMKUMAR	NRSMKPJ2401250003	VASANTHA AVANCHA
NRSMKPJ2404110007	RANGI NAVEEN KUMAR	NRSMKPJ2404250004	USIRIKAPALLY KRISHNAGOUD
NRSMKPJ2404120009	SATHYANAARAYANA GUNDANI	NRSMKPJ2401270007	NINGARABOINA RAJU
NRSMKPJ2404150002	BAL LINGU NAGARAJU	NRSMKPJ2404290001	GOTTIMUKKLA RUKMIN KUMAR
NRSMKPJ2404150007	SUDHAKAR THALARI	NRSMKPJ2403120002	NAVEEN KUMAR
NRSMKPJ2401170003	DARAVATH PANDU	NRSMKPJ2403140003	PAVAN KALYAN MALAVATH
NRSMKPJ2404220001	YADAGIRI KOTALA		

వేలం తేది: 23-10-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 4-6-88, 1వ అంతస్తు,సింగరప్ప రాంచేంద్రయ్య కాంప్లెక్స్,స్టేషన్‌రోడ్,వికారాబాద్,తెలంగాణ-501101

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
VIKRBPJ2401050001	SRISHAILAM CHAKALI	PARGIPJ2404230003	SRISAILAM ERRA
PARGIPJ2404120002	ANIL KUMAR SUNNALA	PARGIPJ2404290006	ANIL KUMAR SUNNALA
PARGIPJ2404120004	NARESH T	VIKRBPJ2404290003	RAVI KUMAR G
PARGIPJ2404170004	KHAJA MOHAMMAD	PARGIPJ2404290005	RAVI VISLAVATH
PARGIPJ2404170003	IMRAN AKBERALI	PARGIPJ2404300002	VENKATESH KAVALI
PARGIPJ2404230001	VEERESHAM KATTA	PARGIPJ2404300001	SRISAILAM ERRA

వేలం తేది: 23-10-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 3-3-97/1, 1వ అంతస్తు,పల్లోడ్ షాపింగ్ కాంప్లెక్స్,బస్టాండ్ ఎదురుగా,జహీరాబాద్ ,తెలంగాణ-502220

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
ZHRBDPJ2404050002	VENKATA PRABHU THONTA	ZHRBDPJ2404250007	NATTALA BALAPPA
ZHRBDPJ2404050004	PUSHPALATHA GOTTATI	ZHRBDPJ2404260002	RAJU BANDI
ZHRBDPJ2404110003	AMRUTHA YERROLA	ZHRBDPJ2404270005	BALAMMA BEGARI
ZHRBDPJ2404150001	SHANKAR POTHURAJ	ZHRBDPJ2404270010	SANGAMESHWAR BURDIPARD
ZHRBDPJ2404180008	PARGI SRINIVAS	ZHRBDPJ2404290002	MATAM SURESH SWAMY
ZHRBDPJ2404220009	PARGI SRINIVAS		
ZHRBDPJ2404220003	SWAROOPA NADIMIDODDI		

వేలం తేది: 23-10-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 3-5-53/1, 1వ అంతస్తు,కొత్తబస్టాండ్ ఎదురుగా,వీరభద్రనగర్,సంగారెడ్డి ,తెలంగాణ-502001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
SNGRYPJ2401040002	RATHOD VAKIL	SDSPTPJ2404270004	CHANDHU GOUD GADINDLA
JGPETPJ2404080001	NAROTHAMKUMAR SAYYA	SNGRYPJ2404290009	CHAKALI NARASHIMHA
SNGRYPJ2404080004	KRISHNA BEGARI	SNGRYPJ2404290008	GOURIGARI ASHOK
JGPETPJ2401090005	SUDHAKAR THARLAPALLY	SNGRYPJ2404290007	CHAKALI LATHA
JGPETPJ2404160001	NARAYANA SANGANNAGARI	SNGRYPJ2404300013	KAWLE CHANDRASHEKAR
SDSPTPJ2404190001	RAVI LUNAVATH	SDSPTPJ2404300005	MAHESH BABU DAPPU
SDSPTPJ2404220002	RAVI LUNAVATH	SNGRYPJ2404300007	RAMCHANDRAIAH MUNGALA
JGPETPJ2404230002	HIRA SINGH BAVURI	SNGRYPJ2403110007	RAMESH BURJUKADI
JGPETPJ2404260003	NAROTHAMKUMAR SAYYA		
SDSPTPJ2404270001	ALTAF MOHAMMAD		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ మల్లికార్జునరెడ్డి ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.10.2024
స్థలం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

















































సిద్ధిధాత్రిదేవిగా వనదుర్గమ్మ

అట్టహాసంగా సుహాసిని పూజ, చండీహోమం



విశేష అలంకరణలో అమ్మవారు

పాపన్నపేట, అక్టోబరు 11 : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన శుక్రవారం మహార్నవమిని పురస్కరించుకుని ఏడుపాయల ఆలయంలో విశేష పూజలను నిర్వహించారు. వనదుర్గామాత సిద్ధిధాత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. గోకుల్‌షెడ్‌లో ప్రతిష్ఠించిన ఉత్సవ విగ్రహాన్ని సర్వనారాయణిదేవిగా అలంకరించారు. ఆలయంలో సుహాసిని పూజ, చండీహోమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. జిల్లా న్యాయాధికారి లక్ష్మీశారద కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర పాఠశాల విద్యా పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఏపీలో పట్టుబడిన ఏడుపాయల హుండీ దొంగలు

ఏడుపాయల వనదుర్గామాత హుండీ దొంగలను ఎట్టకేలకు గుర్తించారు. పాపన్నపేట మండలం వాసి ఈ దొంగతనానికి సూత్రధారిగా భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరో ముగ్గురితో కలిసి అతడు దొంగతనానికి పాల్పడ్డట్లు అక్కడిపోలీసులు నిర్ధారించారు. పాపన్నపేట పోలీసులు అక్కడికి వెళ్లి నిందితులను తీసుకువచ్చేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం. ఆగస్టు 9న గుర్తుతెలియని దొంగలు దుర్గమ్మ ఆలయంలోకి చొరబడి రెండు హుండీలను ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ దొంగలను గుర్తించలేకపోయారు. అయితే, మండలంలోని మిన్పూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు, ఏపీకి చెందిన ముగ్గురు దొంగలతో కుమ్మక్కై అక్కడ పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. అతడే వారిని తీసుకొని, ఏడుపాయల ఆలయంలో చోరీకి పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. ఏపీలో జరిగిన ఇతర కేసుల్లో నిందితులను విచారించే క్రమంలో ఈ చోరీ విషయం వెలుగుచూసింది. సిద్దిపేట జిల్లా వర్గల్ సరస్వతీ ఆలయంలో సైతం ఈ ముఠా చోరీకి పాల్పడ్డట్లు గుర్తించారు. ఈ విషయమై పాపన్నపేట ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్‌ను సంప్రదించగా, నిందితులను పీటీ వారెంట్స్‌పై తీసుకొచ్చి విచారణ జరుపుతామన్నారు.

30 గంటల్లో శిశువు కిడ్నాప్ కేసు ఛేదన

సంగారెడ్డి క్రైం, అక్టోబరు 11 : సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన శిశువు కిడ్నాప్ కథ సుఖాంతమైంది. కిడ్నాపైన 30 గంటల్లోనే కేసును జిల్లా పోలీసులు ఛేదించి పసిపాపను తల్లి చెంతకు చేర్చారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీ సత్తయ్యగౌడ్ శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఈనెల 9వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు పసిపాపను అపహరించుకుని పోయారు. పోలీసులు రంగంలోకి దిగి సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. ప్రత్యేక బృందాలతో దర్యాప్తు జరిపారు. సంగారెడ్డి పట్టణానికి చెందిన రుక్సానా బేగంకు పదహారు సంవత్సరాల క్రితం దస్తగిరితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. కొన్ని రోజుల క్రితం దస్తగిరి చనిపోవడంతో పాతబస్తీకి చెందిన మహ్మద్ సమీర్‌ను వివాహం చేసుకుని హైదరాబాద్‌లోని బోరబండలో నివాసముంటుంది. తమకు ఆడపిల్లలు లేని కారణంగా ఈనెల 9వ తేదీన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పసిపాపను ఎత్తుకెళ్లడానికి రుక్సానా బేగం చిన్నమ్మ కూతురు ముస్కాన్ బేగం, ముస్కాన్ చెల్లెలు జువేరియా ఫాతిమా, రుక్సాబేగం తల్లి సయిదా బేగం బుర్కాలు వేసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. శిశువును ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాల ద్వారా దర్యాప్తు జరిపిన సంగారెడ్డి పోలీసులు పసిపాపను కిడ్నాపర్ల నుంచి కాపాడి ఆమె తల్లి చెంతకు చేర్చారు. నిందితులు రుక్సానాబేగం, సయిదాబేగం, ముస్కాన్, జువేరియా ఫాతిమలను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. స్పెషల్ టీంలోని సదాశివపేట సీఐ మహేష్‌గౌడ్, పటాన్‌చెరు సీఐ ప్రవీణ్‌రెడ్డి, సీసీఎస్ ఎస్‌ఐ శ్రీకాంత్, ఎస్‌ఐ విజయగౌడ్, వినయ్, హరిశంకర్‌గౌడ్‌ను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ ఎస్.భాస్కర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దసరా ధూంధాం

నేడు విజయదశమి.. వేడుకలకు ఏర్పాట్లు పూర్తి | **మెదక్ జూనియర్ కళాశాల మైదానం, సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో రావణవధ**



మెదక్ జూనియర్ కళాశాలలో దహనం కోసం ఏర్పాటు చేసిన దశకంఠుడి బొమ్మ

● **విద్యుత్‌దీపాలు, కటౌట్లు, స్వాగత తోరణాలతో కోలాహలం**

మెదక్ అర్బన్, అక్టోబరు 11 : దసరా వేడుకలకు పల్లె, పట్టణం సిద్ధమైంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే విజయదశమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పలుచోట్ల రావణ దహనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. శనివారం పండుగకు కావాల్సిన సామగ్రి, నూతన వస్త్రాల కొనుగోళ్లతో మార్కెట్లో రద్దీ నెలకొంది. దసరా రోజు వాహన పూజలు నిర్వహించనున్నారు. నవరాత్రోత్సవాలలో భాగంగా దేవీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ప్రతీ సంవత్సరంలాగే మెదక్ పట్టణంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 21వ దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేశారు. భారీ రావణాసురుడి విగ్రహాన్ని రూపొందించారు. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు రావణదహనం నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొనున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు.

సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 11 : సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియం దసరా వేడుకలకు ముస్తాబయింది. మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే విద్యుత్ దీపాలు, కటౌట్లు, స్వాగత తోరణాలతో ప్రధాన రోడ్డు కోలాహలంగా మారింది.



సంగారెడ్డిలో తీర్చిదిద్దుతున్న రావణుడి భారీ బొమ్మ



సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విద్యుత్‌దీపాలు

అంబేద్కర్ స్టేడియంలో శమీ పూజ, రావణ దహనం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. పాత బస్టాండ్ సమీపంలోని రాంమందిర్ వద్ద నుంచి శ్రీసీతరామచంద్రస్వామి, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్రగా అంబేద్కర్ స్టేడియంకు చేరుకుంటారు. శమీ పూజను నిర్వహించి, రావణసుర దహనం చేపడతారు. విజయవాడకు చెందిన ప్రత్యేక నిపుణుల ఆధ్వర్యంలో భారీ బాణాసంచాలను కాల్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో పాటు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మిరవి, టీపీసీసీ కార్యదర్శి తోపాజీ అనంతకిషన్ తదితరులు పాల్గొననున్నారు.



రావి ఆకుపై రావణ సంహార చిత్రాన్ని తీర్చిదిద్దిన లీఫ్ ఆర్టిస్టు

రావి ఆకులపై దసరా ప్రాముఖ్యత

నారాయణఖేడ్, అక్టోబరు 11: లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి. చెడు ఎంత దుర్మార్గమైనదైనా ఎంత శక్తివంతమైన విజయం మంచినే వరిస్తుంది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన లీఫ్ ఆర్టిస్టు శివకుమార్ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రావి ఆకులపై మహిషాసురమర్ధిని, దుర్గామాత, రావణసంహార చిత్రాలను వేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



దర్జీ ఇంట్లో డాక్టర్స్

ఒకే ఇంట్లో నలుగురు అమ్మాయిల వైద్య విద్యాభ్యాసం



తల్లిదండ్రులు, నలుగురు అమ్మాయిలను అభినందిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట కల్చరల్, అక్టోబర్ 11 : సిద్దిపేట పరిధిలోని నర్సాపూర్‌కు చెందిన కొంక రాంచంద్రం, శారద దంపతులకు నలుగురు కూతుళ్లు. 14 సంవత్సరాల నుంచే రాంచంద్రం కులవృత్తి టైలరింగ్ చేస్తూ జీవనం గడుపుతున్నాడు. ఒక కూతురు పుడితేనే కంగారు పడే సమాజంలో నలుగురు కూతుళ్లను కష్టపడి చదివించాడు. తమ కుటుంబ నేపథ్యాన్ని వివరిస్తూ వారిని ప్రోత్సహించాడు. నలుగురు కూతుళ్ల మెడిసిన్‌లో సీటు సంపాదించేలా ధైర్యాన్ని నింపాడు. కులవృత్తి చేస్తూనే కూతుళ్లను ఉన్నత విద్య చదివించారు రాంచంద్రం, శారద దంపతులు. పెద్ద కూతురు కొంక మమత 2018లో నీట్‌లో 521 ర్యాంకు రావటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ సిద్దార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఈ సంవత్సరం మార్చిలో మమత ఎంబీబీఎస్ పూర్తయింది. రెండో కూతురు కొంక మాధురికి 2020లో నీట్ ఎంబీబీఎస్ సీటు రాగా, ప్రస్తుతం కరీంనగర్ చల్మెడ ఆనందరావు కాలేజ్‌లో ఫైనల్ ఇయర్ చదువుతుంది. ఇక మిగిలిన ఇద్దరు కవల అమ్మాయిలు కొంక రోహిణి, కొంక రోషిణి తాజాగా విడుదలైన నీట్ ఫలితాల్లో మెడిసిన్‌లో ర్యాంకులు సాధించారు. రోహిణికి స్టేట్ ర్యాంకు 2570, ఆలిండియాలో లక్షా 55వేలు, రోషిణికి రాష్ట్రస్థాయిలో 1061, ఆలిండియాలో 91603 ర్యాంకు వచ్చింది. అంతేకాకుండా కొద్దిరోజుల కిందట జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రోషిణి, రోహిణి వైద్య విద్య కోసం రూ.50 వేలు ఆర్థిక సాయంగా అందించారు. భవిష్యత్‌లో ఏ అవసరమున్నా తనవద్దకు రావాలని సూచించారు.

'గీతం'లో నవరాత్రి వేడుకలు



నవరాత్రి వేడుకలలో పాల్గొన్న విద్యార్థినులు

పటాన్‌చెరు రూరల్, అక్టోబర్ 11 : హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు బతుకమ్మ, నవరాత్రి సంబరాలను 'జష్న్-ఎ-బహారా' పేరిట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పలువురికి శాశ్వత జ్ఞాపకాలను మిగిల్చింది. బతుకమ్మ తయారీ, రంగోలి పోటీలో ఉత్సాహభరితంగా పాల్గొని, తమ సృజనాత్మకతను చాటారు. ఫుడ్ స్టాళ్లలో వివిధ రకాల రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు. చివరగా, మరపురాని గర్బా నైట్‌తో వేడుకలను ముగించారు. హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో శుక్రవారం 'ప్రపంచ వాస్తుశిల్పుల దినోత్సవా'న్ని నిర్వహించారు. పర్యావరణంతో పాటు జన సమూహాలకు సేవలందించడంలో ఆర్కిటెక్చర్ పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించే లక్ష్యంతో దీనిని నిర్వహించారు. భవనాల రూపకల్పన, పట్టణ ప్రణాళికలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలను వెలికితీసి, వాటిని ఇతరులతో పంచుకోవడాన్ని ప్రోత్సహించారు. అలాగే 'పట్టణ ప్రణాళిక, మహిళల భద్రత' అనే అంశంపై చర్చాగోష్ఠిని నిర్వహించారు. మహిళలకు అభద్రతా భావానికి దోహదపడే పట్టణ రూపకల్పనలో ఎదురవుతున్న సవాళ్లను విద్యార్థులు ఈ సందర్భంగా చర్చించారు. చివరగా విజేతలు, కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు. దీనిని అసిస్టెంట్ ప్రొఫెసర్ తపతి తపస్విత భంజా, విద్యార్థినులు శివాని, ముస్కాన్, అనుశ్రీ, భవ్య సమన్వయం చేశారు.

పేద వైద్య విద్యార్థికి అండగా మాజీమంత్రి హరీశ్‌రావు

● **ఫీజు రూ.3.75 లక్షలు చెల్లింపు**



రాంపాల్‌నాయక్‌ను అభినందిస్తున్న మాజీమంత్రి హరీశ్ రావు

నారాయణఖేడ్, అక్టోబరు 11: ఖేడ్ మండలం పలుగుతండాకు చెందిన రాంపాల్‌నాయక్‌కు మూడేళ్ల క్రితం ప్రభుత్వ కళాశాలలో వైద్య సీటువచ్చింది. కాగా, హాస్టల్‌ఫీజు చెల్లించలేని పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రెండేళ్లకు సంబంధించిన హాస్టల్ ఫీజు రూ.2.40 లక్షలతో పాటు ప్రస్తుత సంవత్సర ఫీజు రూ.1.35 లక్షలను చెల్లించి ఆదుకున్నారు. శుక్రవారం రాంపాల్‌నాయక్‌తో పాటు అతడి తల్లిదండ్రులు శంకర్‌నాయక్, సక్రిబాయి హైదరాబాద్‌కు వెళ్లి హరీశ్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాంపాల్ నాయక్‌కు హరీశ్‌రావు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. బాగా చదువుకొని పేదలకు వైద్యమందించాలని సూచించారు.

ద్విచక్రవాహనం సైకిల్‌ను ఢీకొని యువకుడి మృతి



శేఖర్ (ఫైల్)

కౌడిపల్లి,అక్టోబరు 11: మండలంలోని జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి సైకిలిస్టును ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఇట్టబోయిన శేఖర్(23) శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై కౌడిపల్లి నుంచి ధర్మసాగర్ గేట్ వైపు బయలుదేరాడు. నర్సాపూర్ వైపు వెళ్తుండగా వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టింది. అదే సమయంలో ఆ ద్విచక్రవాహనాన్ని మరో ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో సైకిల్‌పై ఉన్న శేఖర్ కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. పండగ పూట గ్రామంలో యువకుడి మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



జహీరాబాద్: రాచన్నపేటలో బతుకమ్మవేడుకలు



నారాయణఖేడ్ మండలం సత్యగామలో ..



పటాన్‌చెరు రూరల్: ఇస్నాపూర్ వేడుకల్లో కాట సుధారాణి

నారాయణఖేడ్, అక్టోబరు 11 : ఖేడ్ మండల పరిధిలోని సత్యగామలో శుక్రవారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అంబరాన్నంటాయి. సత్యగామలో ఒకరోజు ఆలస్యంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో బతుకమ్మలను ఉంచి వేడుకలు జరుపుకున్నారు.

జహీరాబాద్ : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలో మహిళలు గురు, శుక్రవారాల్లో ఘనంగా నిర్వహించారు. ఆనంద్‌నగర్ కాలనీ, రాచన్నపేట, పద్మశాలీభవన్ శాంతినగర్ తదితర ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మలను వివిధపూలతో అందంగా అలంకరించి ప్రధానచౌరస్తాలో పెట్టి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

● పటాన్‌చెరు రూరల్: ఇస్నాపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం సర్పంచ్ బాలమణిల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కాట సుధారాణి ఇతర మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు

యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి



విజేత జట్టుకు కప్పును అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, అక్టోబరు 11: ఖేడ్ ప్రాంతంలోని యువకులు, క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడాల్లో నైపుణ్యం సాధించి జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డికి సూచించారు. ఖేడ్ తహసీల్ మైదానంలో పట్లోళ్ల కిష్టారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన నారాయణఖేడ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విన్నర్‌గా నిలిచిన స్పైన్ డాక్టర్ టీంకు రూ.50 వేలు, రన్నర్ వామ్‌ఆప్ టీంకు రూ.25 వేల చెక్కులతో పాటు కప్పులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీకేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో సైతం టోర్నీలు నిర్వహించాలని సూచించారు. ఖేడ్‌లో ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కోరగా మంజూరుకు హామీ ఇచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పట్లోళ్లసుధాకర్ రెడ్డి, నాయకులు వినోద్‌పాటిల్, కిషన్‌నాయక్ ఉన్నారు. ఖేడ్ మండలం చాప్టా.కె లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, టీపీసీసీ సభ్యులు కర్నె.శ్రీనివాస్ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

బంగారమ్మ ఆలయం వద్ద భక్తుల సందడి

మనోహరాబాద్, అక్టోబర్ 11: మండలంలోని కాళ్లకల్ గ్రామశివారులో జాతీయ రహదారి వద్ద బంగారమ్మ ఆలయం శనివారం దసరా పండుగ సందర్భంగా సందడి నెలకొన్నది. భక్తులు బంగారమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడానికి బారులు తీరారు. దసరా పండు కావడంతో పరిసర ప్రాంతాల్లోని వాహనదారులు తమ వాహనాలకు పూజ కార్యక్రమాలు జరిపించుకున్నారు. బంగారమ్మ సన్నిధిలో దుర్గామాత భక్తబృందం అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జహీరాబాద్‌లో ఆర్‌ఎస్‌ఎస్ పథసంచాలన్



జహీరాబాద్‌లో ఆర్‌ఎస్‌ఎస్ గీతాలాపన చేస్తున్న స్వయంసేవకులతో మాజీ ఎంపీ బీబీపాటిల్

జహీరాబాద్, అక్టోబరు 11: రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో పథసంచాలన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పద్మశాలీభవన్‌లో వారంతా సమావేశం కాగా, అక్కడ ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు ర్యాలీలో పాటించాల్సిన నియమాలు, విధానాలు, ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యాల గురించి వివరించారు. అనంతరం ప్రధానరహదారి గుండా దత్తగిరికాలనీలో గల పంచముఖి హనుమాన్ ఆలయంవద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి తిరిగి పద్మశాలీభవన్‌కు చేరుకున్నారు. రోడ్లపై ర్యాలీ సందర్భంగా ప్రజలు వారిపై పూలను చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీపాటిల్, ఆర్‌ఎస్‌ఎస్ సహప్రాంత ప్రముఖ్ ప్రభుకుమార్, నగర సహసంఘ సంచాలక్ డా.సురేష్‌కులకర్ణి, ప్రధాన కార్యవాహ మహేష్, జిల్లాప్రచార ప్రముఖ్ బోయిని శ్రీనివాస్, తపస్ జిల్లానాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

● మునిపల్లి: మునిపల్లిలో ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో స్వయం సేవకులు గణవేష్‌తో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ బాలేజీ, ఖండ కార్యవాహ విశ్వనాథ్‌జీలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు, తులం బంగారం ఏమయ్యాయి?



నర్సాపూర్: రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, అక్టోబరు 11: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి పథకంలో అదనంగా తులం బంగారం, బతుకమ్మ చీరలు ఏమయ్యాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 9నెలలు దాటుతున్నా ఇంకా హామీలను అమలు చేయకపోవడమేంటని మండిపడ్డారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలోని 81 మంది లబ్ధిదారులకు స్థానిక రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ చీరలను కూడా ఇవ్వకుండా మహిళలను మోసం చేశారన్నారు. రైతు భరోసా డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.శ్రీనివాస్, మున్సిపల్‌చైర్మన్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

● శివ్వంపేట: గత మూడు నెలలుగా కల్యాణ లక్ష్మి చెక్కులను ఆపేశారని, కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని ఎమ్మెల్యే సునీత రెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేటలోని రైతు వేదికలో శుక్రవారం శివ్వంపేట, మనోహరాబాద్ మండలాలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని మనోహరాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ షఫీయొద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మనోహరాబాద్ తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ కిషన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మూడున్నర నెలలుగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో పండుగ పూట ఆకలితో అలమటిస్తున్నామని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేయడంతో సభ రసాభాసగా మారింది.

భగలాముఖి ఆలయంలో సహస్ర పుష్పార్చన



అమ్మవారికి సహస్ర పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

శివ్వంపేట, అక్టోబరు 11: మండల కేంద్రంలోని భగలాముఖి శక్తి పీఠం ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో సహస్ర పుష్పార్చన, అమ్మవారికి పల్లకీసేవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై పూజలు చేశారు. పుష్పార్చన కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేయడంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. అమ్మవారి దీక్ష బూనిన ఆలయ ఆలయ ట్రస్ట్ మెంబర్ మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్తా అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ స్థల దాత పబ్బ స్వరూప రమేష్ గుప్తా ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్స్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు చంద్ర గౌడ్, మన్సూర్, భక్తులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో సామూహిక కుంకుమార్చన



సామూహిక కుంకుమార్చనలో మహిళలు

పెద్దశంకరంపేట, అక్టోబరు 11: మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్రాం రామాగౌడ్‌పీపుల్ వెల్ఫేర్‌ట్రస్టు చైర్మన్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోదరుడు సుధాకర్‌రెడ్డి మండపంలో అమ్మవారికిప్రత్యేక పూజకార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలోగంగాధర్‌గౌడ్, మహంకాళికృష్ణమూర్తి, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహిషాసురమర్ధినిగా బోరంచ నల్లపోచమ్మ

మనూరు,అక్టోబరు 11: దేవీశరన్నవరాత్రిఉత్సవాలలో భాగంగా మనూరు మండల పరిధిలోని బోరంచలో నల్లపోచమ్మ తల్లి శుక్రవారం భక్తులకు మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం అమ్మవారికి విశేష పంచామృత అభిషేకం, మహానైవేద్యం, నక్షత్ర హారతి తదితర పూజలను నిర్వహించారు.

గ్రామ దేవతలకు ఒడిబియ్యం సమర్పణ

వెల్దుర్తి, అక్టోబరు11 : మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదుర్గాభవాని సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి భక్తులు శుక్రవారం మహిషాసురమర్ధిని రూపంలో పూజలు నిర్వహించారు. అమ్మవారి మాలను ధరించిన మాతలు వెల్దుర్తిలోని దుర్గామాత, భూలక్ష్మీదేవి, రేణుక ఎల్లమ్మ, రాజరాజేశ్వరి దేవి, పోచమ్మ తదితర గ్రామ దేవతలకు ఓడి బియ్యం పోశారు.

తుల్జాపూర్ బయలుదేరిన భవానీ దీక్షదారులు

నారాయణఖేడ్, అక్టోబరు 11: దసరా సందర్భంగా భవానీ దీక్షలు చేపట్టిన భక్తులు శుక్రవారం మండలపరిధిలోని చల్లగిద్ద తండా నుంచి ఇరుముడి ధరించి మహారాష్ట్రలోని తుల్జాపూర్‌కు బయలుదేరారు. సేవాలాల్‌సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌చౌహాన్ ఆధ్వర్యంలో దీక్షాదారులు జై భవానీ, జై సేవాలాల్ నినాదాలతో నడుచుకుంటూ పాదయాత్ర కొనసాగించారు.